
# నిర్ణయం!

రచన : శ్రీ పేరిచర్ల రామకృష్ణ



(రచయిత)

రాత్రి...!

బాగా పొద్దు పోయింది! చీకటి దట్టంగా అలుముకుంది.

జానకి గదిలో అసహనంగా పచార్లు చేస్తోంది.

సరిగ్గా-అప్పుడే తలుపు శబ్దమయింది.

వెళ్ళి తలుపు తీసింది-యెదురుగా భర్త రాఘవులు.

గోడ గడియారం పన్నెండు దాటినట్లుగా పెద్ద ముల్లు-చిన్న ముల్లు ప్రక్కకి నెమ్మదిగా జరిగింది.

''మళ్ళీ తాగొచ్చారా?...'' భర్త తాగి రావటాన్ని గ్రహిస్తూ అంది జానకి.

''మళ్ళీ తాగి రావటమేమిటి పిచ్చిదానా! మళ్ళీ మళ్ళీ తాగుతూనే వుంటానే...ఎప్పుడూ తాగుతూనేవుంటాను.'' ఆదో పెద్ద జోకలా జానకి వంక విచిత్రంగా చూస్తూ అన్నాడు.

''ఛీ-ఛీ... ఈ మనిషి ఈ జన్మకు మారరు!'' మనస్సులో అనుకోకుండా వుండలేక పోయింది.

''ఏమిటి ... నోట్లో గొణుగుతున్నావ్!'' అనుమానం వ్యక్తం చేస్తూ అన్నాడు రాఘవులు.

''ఏమీ లేదు. ముందు స్నానం చేసి రండి. భోజనం వడ్డిస్తాను.'' భర్తకు తువ్వాలు అందిస్తూ అంది.

''భగవంతుడా! మా బ్రతుకుల్ని నువ్వే కడతేర్చాలి.'' భర్త స్నానానికి వెళ్ళినప్పుడు అనుకోకుండా వుండలేక పోయింది.

రాఘవులు స్నానం చేసి వచ్చాడు.

భోజనం వడ్డించింది జానకి.

''ఏవండీ? మీరు ఆ పాడుతాగుడు మానేయకూడదండీ!''

భోజనం చేస్తున్న రాఘవులు జానకి వంక తీక్షణంగా చూసాడు.

''అంత కోపంగా చూస్తున్నారు. నేనన్నదాంట్లో తప్పేముంది. చెప్పండి?''

''నీకూ లక్ష సార్లు చెప్పాను. భోజనం చేస్తున్నప్పుడు ఇలాంటి వెధవ మాటలు మాట్లాడొద్దని! అయినా నీకివేం బుద్ధి? నేను తాగితే నీకేమొచ్చింది?'' కోపంగా అన్నాడు రాఘవులు.

''ఔనండీ! నేనేమన్నా తప్పే! మీరు తాగుడు మొదలు పెట్టాక, ఇంటి బాధ్యత సవ్యంగా చూస్తున్నారా? లోక

బపితావారి వారి...
ప్రత్యేక తయారింపులు
* సిఫోర్ * చూన్స్త్రి
* రావ్ఘూ * సెలెక్షన్
* దట్ సెలక్షన్
Phone : 22909
BAPITA KNITTERS
Lakshmi Nagar, TIrupur- 638 602.

మంతా మన గురించి ఏమనుకుంటున్నారో-ఎప్పుడయినా విన్నారా?'' గద్గద కంఠంతో అంది జానకి. కళ్ళల్లో నీళ్లు ఉబికి వచ్చింది.

''ఛీ...మీ ఆడాళ్ళ దగ్గరున్న వెధవబుద్ధి ఇదే!''

భోజనం పూర్తి కాకుండానే కంచంలో చేతులు కడుక్కొని విసురుగా లేచిపోయాడు రాఘవులు భార్యమీద విసుక్కుంటూ.

భర్త ప్రవర్తన ఆమెకు మామూలే! చాలా మంది భార్యలకి భర్త నిలకడగా కనిపించేది భోజనం చేసే సమయంలోనే. ఆనందాన్నీ, అసహనాన్నీ అప్పుడే వెళ్ళగ్రక్కుకుంటారు. ఎంతమంది భర్తలు భార్య మాటలు ఓపికగా వింటారన్నది ఆలోచించాల్సిందే.''


''పాలవాడు పొద్దుటే వచ్చి నెలక్రితం డబ్బు ఆయినా ఇమ్మన్నాడు. లేకపోతే పాలు తీసుకు రావటం జరగదని ఖచ్చితంగా చెప్పి, మరీ వెళ్ళాడు ''

భర్తను అనుసరిస్తూ నెమ్మదిగా చెప్పింది జానకి.

''వాడు లేకపోతే మరొకడు పోస్తాడు.'' ముఖం చిట్లించాడు రాఘవులు.

''మనకు ఎవ్వరూ పాలు పోయరండీ! మనం సవ్యంగా ఎప్పుడు డబ్బు చెల్లిస్తున్నామని? ఇంటి ఓనరు నాలుగు రోజులనుంచి నా ప్రాణం తోడేస్తున్నాడంటే నమ్మండి... రేపటిలోగా ఇంటద్దె చెల్లించకపోతే ఖాళీ చేయాల్సి వుంటుం


With best compliments from :




దనీ చెప్పాడు. స్కూలు ఫీజు కట్టలేదని మనవాడిని స్కూలుమంచి పంపించి వేసారు. నాతో పోట్లాడి ఇప్పుడే పడుకున్నాడు. అన్నం కూడా తినలేదు. ఇక పెళ్ళీడు కొచ్చిన అమ్మాయికి సరియైన బట్టలే కుట్టించలేక పోతున్నాము. ఎదుగుతున్న వయస్సును దాచుకోవటానికి ఎంత ప్రయాస పడుతుందో...ఎప్పుడయినా అమ్మాయి స్థితి చూసారా? డబ్బు తీసుకు రాకపోతే అరువు యివ్వటం జరగదని షావుకారు మరీ నొక్కి చెప్పాడు.'' భోరున ఏడుస్తూ చెప్పింది జానకి.

భార్య మాటలకి, ఏడుపులకి రాఘవులు కరిగి పోలేదు. సరికదా మరింత రెచ్చిపోయాడు.

''నా తాగుడువల్లే దీనంతటికీ కారణం అంటావ్... అంతేకదా! ఈసారి తాగుడు మానుకుని వెధవ నీతులు చెబితే చంపేస్తాను. జాగ్రత్త!''

''తాగుడు పూర్తిగా మానమని చెప్పటం లేదండీ... ఇంట్లో పరిస్థితిని అర్థం చేసుకోమంటున్నాను. తాగుడు తగ్గించమంటున్నాను. కనీసం యింటి అవసరాలను తీర్చమంటున్నాను. మీకు వెయ్యి రూపాయలు జీతం వస్తున్నా, ఇంటికి కనీసం రెండు వందలన్నా తీసుకు రాకపోతే, ఈ సంసారాన్ని ఎలా ఈడ్చుకు రావాలండీ! పిల్లల భవిష్యత్ గురించి ఎప్పుడయినా ఆలోచించారా? ఇరవై నాలుగ్గంటలూ తాగుడే జీవితం అనుకుంటే! మేమంతా ఏమైపోవాలా చెప్పండి. పరిస్థితులను అర్థం చేసుకుని తాగుడుకయ్యే ఖర్చును, ఇంటి అవసరాలను తీర్చమని ప్రార్థిస్తున్నా

With best compliments from :




33, K. V. P. Lay out Karuvampalayam, TIRUPUR-638 604

నండీ!''

ఇంకా ఏడుస్తూనే అంది జానకి.

ఎలాంటి వ్యసనపరులయినా కొందరు మాటలకే మారిపోతారు. కొందరు భార్య కన్నీటికి కరిగిపోతారు. కొందరు జీవితంలో పెద్ద దెబ్బ తగిలితేగానీ అసలు కూరుకుపోతున్న విషయాన్ని తెలుసుకోలేరు.

''ఛీ...ఇంటికి వస్తే ఎప్పుడూ వెధవ సాధింపు... ఇక్కడ కంటే ఆ సారా దుకాణమే ప్రశాంతంగా వుంటుంది. ఫ్యాక్టరీ హోరులోంచి యిక్కడికి వస్తే...నీ పోరు మరీ ఎక్కువై పోయింది.''

జానకిపై విసుక్కుంటూ అంత అర్ధరాత్రిలోనూ ఇంటి నుంచి బయటకి వెళ్ళిపోయాడు.

చీకట్లో కలిసిపోయిన భర్తను చూస్తూ శిలాప్రతిమలా మిగిలిపోయింది.

O O O

మర్నాడు—

మామూలుగానే తూలుతూ వచ్చి తలుపు తట్టాడు రాఘవులు.

పదహారేళ్ళ కూతురు తలుపు తీసింది.

ఎప్పుడూ లేనిది ఆ రోజు తన కూతురు తలుపు తీయటము చూసి, రాఘవులు ఆశ్చర్యపోయాడు.

''అమ్మేది?''

''అమ్మ వస్తుంది. ముందు స్నానం చెయ్యి నాన్నా!'' అందీ అందని చిరుగుల పైటకొంగును భుజంచుట్టూ కప్పుకుంటూ అంది.

''వెధవ్వేషాలు వేస్తే చంపేస్తాను. ముందు మీ అమ్మ ఎక్కడికి వెళ్ళిందో చెప్పు'' కూతురి వంక గుడ్లురిమేలా చూసాడు.

తండ్రి కోపాన్ని చూసి లేడిపిల్లలా బెదిరిపోయింది.

సరిగ్గా అప్పుడే ముఖం మీద మెరుస్తున్న స్వేద బిందువుల్ని కొంగుతో తుడుచుకుంటూ లోనికి వచ్చింది జానకి.


''ఇంత పొద్దు పోయేదాకా బయట తిరగాల్సిన పని నీ కేమిటి?'' భార్య వంక చూస్తూ కోపంగా ప్రశ్నించాడు రాఘవులు.

జానకి భర్త వంక నిర్లక్ష్యంగా చూసింది.

భర్త ప్రశ్నకు బదులివ్వకుండా, విసురుగా లోనికి వెళ్ళిపోయింది.

[సశేషం]

Sagar



ఉత్కృష్టమైనది
మరియు
దీర్ఘకాలమన్నిక!!
"సాగర్"
డొమెస్టిక్ మోనోబ్లాక్ పంపులు
వాడిన ప్రతివారూ
మెచ్చుకొంటున్నారు.
(ఒక సంవత్సరము గ్యారంటీ)

—: తయారించువారు :—

V S G ENGINEERING INDUSTRIES

K. R. Puram Road, Ganapathy P.O., COIMBATORE-641 006. Phone : 33798.